ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 23-05- 2026 | సంపుటి: 17, సంచిక: 50, | నిజామాబాద్, | పేజీలు : 8, | వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

## తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం - దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు

**పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు - విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు**

**వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు - బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**




హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) : సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఫైనాన్స్ – ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు.

రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...




# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్‌గా తెలంగాణ

**పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'**

**నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'**

**'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు**




హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) : డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని,

తరువాయి 2వ పేజీలో...

# ఒకే హాస్పిటల్‌లో 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

**అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్ అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**



హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) : నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు.

తరువాయి 2వ పేజీలో...

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు భాగస్వాములు కావాలి

**వ్యవసాయ రుణాలను పంట రుణాలకే పరిమితం చేయకుండా మౌలిక వసతులు, విలువ ఆధారిత వ్యవసాయానికి విస్తరించాలి**

**49వ ఎస్ఎల్‌బీసీ త్రైమాసిక సమావేశంలో మంత్రి తుమ్మల**




హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) : ప్రజాభవన్‌లో నిర్వహించిన 49వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ త్రైమాసిక సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు, NABARD అధికారులు, సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ

తరువాయి 2వ పేజీలో...

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

**- లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి**

**- రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) : రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...



3లో

# రైతులు అధైర్య పడవద్దు

**- చివరి గింజ వరకూ కొంటాం : మంత్రి అడ్లూరి**

## కలం కౌంటర్




# ముదిరాజులకు అండగా ఉంటా

**మాజీ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి**



జగిత్యాల ప్రతినిధి మే 22 (ప్రజా కలం) జగిత్యాల్ ముదిరాజ్ సోదరులకు ఏ విధమైన సమస్య ఉత్పన్నమైన తాను తోడుంటా అండగా ఉంటానని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పట్నాలు బోనాల పండుగలో మాజీ మంత్రి, బి ఆర్ ఎడ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాయ కష్టానికి ప్రతీక ముదిరాజ్ సోదరులు అని తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీర్వచనలతో వారు చేసే కష్టం ఆర్థికంగా వాళ్లకు చెందాలని, కష్టాలు ఎదురుకాకుండా చూడాలి పెద్దమ్మ తల్లి దీవెనలు ఎప్పటికి ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. పెద్దమ్మ తల్లి బోనాలు అడబిడ్డలు చేపట్టడం పెద్దమ్మ తల్లి ఆశీర్వచనం యావత్ ముదిరాజ్ కులస్తులకు కాకుండా యావత్ సమాజానికి అందింపచేసే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ కులస్తులు వారి ప్రధాన వృత్తి చేపల వృత్తి గ్రామాలలో చెరువులు కుంటలపై

తరువాయి 2వ పేజీలో...

# రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర సంక్షేమం రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు..

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ విజయవంతం**

**జిల్లా మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారం నా బాధ్యత..**

**జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తాం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి మే 22 (ప్రజా కలం) జిల్లా మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారం నా బాధ్యత అని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం శుక్రవారం జగిత్యాల పట్టణం సుమంగళి గార్డెన్స్ లో నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు నివేదికలను తయారుచేసి దశలవారీగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో 35 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న

తరువాయి 2వ పేజీలో...

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెద్దులుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు.

నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు.

బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2% గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7% తో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం 2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం 4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. మహిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.

రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## అదనపు ఆదాయ వనరుల
# పెంపుపై దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' (ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం) ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశించుకున్న టైమ్ లైన్ (క్యాలెండర్) ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకుహొ శ్రమించాలని స్పష్టం చేశారు.

ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు.

అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన (పెంచిన) భూముల మార్కెట్ విలువలు (రిజిస్ట్రేషన్ ధరలు) అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశంలో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు.

ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (పురపాలక), హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎమీణూ), పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకుహొ దిశా నిర్దేశం చేసింది.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్,హొ రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో
# రోల్ మోడల్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డిఫైన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ఫైనాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ఫైనాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్- ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# ఒకే హాస్పిటల్‌లో 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

మొదటి పేజీ తరువాయి...

నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు.

ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్‌ప్లాంట్లు, రీ-ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం.

నిమ్స్ వైద్య బృందానికి మంత్రి అభినందనలు

నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే, సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తాయన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరాంతానికి మొత్తం డిపాజిట్లు సుమారు రూ.9.43 లక్షల కోట్లకు, మొత్తం అడ్వాన్సులు రూ.12.33 లక్షల కోట్లకు చేరాయని, రాష్ట్ర క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 130.78 శాతంగా నమోదై జాతీయ సగటును మించి ఉందని మంత్రి తెలిపారు. ప్రధాన రంగ రుణాలు రూ.4.09 లక్షల కోట్లు, వ్యవసాయ రుణాలు రూ.1.87 లక్షల కోట్లకు చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల లక్ష్య సాధన 102 శాతం నమోదు కావడం అభినందనీయమని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంలో 84.34 శాతం సాధించిందని, మొత్తం వ్యవసాయ, అనుబంధ రంగాలు, మౌలిక వసతుల కింద రూ.1,68,401 కోట్ల రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం లక్ష్య సాధన నమోదు కావడం రాష్ట్ర బ్యాంకింగ్ వ్యవస్థ పురోగతిని సూచిస్తోందని తెలిపారు. కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ౧+జూాదీ వంటి బ్యాంకులు లక్ష్యాలను మించి రుణాల పంపిణీ చేయగా, మరికొన్ని బ్యాంకులు తమ పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.

అయితే ఇప్పటికీ వ్యవసాయ రుణాలలో అధిక భాగం స్వల్పకాలిక పంట రుణాలకే పరిమితమవడం ఆందోళన కలిగించే విషయమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయం ఇప్పుడు ఉద్యానవనం, ఆయిల్ పామ్, సమగ్ర వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, రక్షిత సాగు, పాడి, మత్స్య, యాంత్రీకరణ వంటి రంగాల వైపు వేగంగా మారుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థ కూడా మారుతున్న అవసరాలకు అనుగుణంగా స్పందించాలని కోరారు. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, ప్యాక్ హౌస్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ వంటి రంగాలకు దీర్ఘకాలిక పెట్టుబడి రుణాలు అందించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తోందని, దాదాపు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీని ఒకే దశలో అమలు చేసి దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. దీని వలన బ్యాంకుల రికవరీలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ రుణ సంస్కృతి పునరుద్ధరించబడిందన్నారు. రైతులు రుణాల చెల్లింపులో క్రమశిక్షణ పాటిస్తున్నందున బ్యాంకులు పెట్టుబడి రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వ్యవసాయ ఎన్‌పీఏలు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గడం, టర్మ్ లోన్ల ఎన్‌పీఏలు కేవలం 2.62 శాతం ఉండటం రైతుల నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

తెలంగాణలో గత రెండు సంవత్సరాలుగా వరి, మొక్కజొన్న ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగిందని, దీంతో నిల్వ సామర్థ్యం, గిడ్డంగులు, డ్రైయింగ్ యార్డులు, రవాణా, లాజిస్టిక్స్, శాస్త్రీయ పంట అనంతర నిర్వహణ వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిందన్నారు. రైతులు తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సిన పరిస్థితులు రాకుండా వేర్ హౌస్ రిసీప్ట్ ఫైనాన్స్, e-NWR ఫైనాన్స్, పంట అనంతర రుణాలను విస్తరించాలని బ్యాంకులను కోరారు. ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోలు, గ్రేడింగ్ యూనిట్లు, రిపెనింగ్ ఛాంబర్లు వంటి మౌలిక వసతులకు రుణాలు అందించాలని సూచించారు.

తెలంగాణలో ఉద్యానవనం, ఆయిల్ పామ్, పసుపు, మామిడి వంటి పంటలకు అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలి పారు. రాష్ట్రంలో కేవలం 6 శాతం సాగుభూమి లోనే ఉద్యాన పంటలు సాగవుతున్నప్పటికీ, వ్యవసాయ స్థూల విలువలో వాటి వాటా 25 శాతం వరకు ఉందన్నారు. రాష్ట్రం ప్రతి సంవత్సరం సుమారు రూ.4500 కోట్ల విలువైన కూరగాయలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటోందని, ఇది కోల్డ్ చైన్, నిల్వ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ అవకాశాలను సృష్టిస్తోందన్నారు. ఆయిల్ పామ్ సాగు ఇప్పటికే 2.91 లక్షల ఎకరాలకు విస్తరించి, దాదాపు 79 వేల మంది రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, వీటికి బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి బలమైన ఆర్థిక మద్దతు అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఇన్‌పుట్ షాపులు, నిల్వ గిడ్డంగులు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, డ్రోన్లు, బయో-ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్లు, వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్లకు వర్కింగ్ క్యాపిటల్ అందించడం ద్వారా గ్రామీణ మౌలిక వసతులు బలోపేతం అవుతాయని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలను వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలని బ్యాంకులను కోరారు. వ్యవసాయ యాంత్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.147.91 కోట్ల బడ్జెట్ కేటాయించిందని మంత్రి తెలిపారు. ఈ పథకం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో అమలు అవుతుందని, రైతులకు నేరుగా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బ్యాంకులు రైతులకు అవసరమైన అదనపు రుణ సహాయం అందించాలని కోరారు.

కౌలు రైతులు సాగుభూమిలో దాదాపు 30 శాతం భాగాన్ని సాగు చేస్తున్నారని, వారికి సకాలంలో పంట రుణాలు అందించడం అత్యంత అవసరమని మంత్రి తెలిపారు. దీనివల్ల అధిక వడ్డీ ప్రైవేట్ అప్పులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, యంత్రాలు వంటి వ్యవసాయ ఇన్‌పుట్ల కొనుగోలుకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. భవిష్యత్ వ్యవసాయ రుణాలు మైక్రో ఇరిగేషన్, సమగ్ర వ్యవసాయం, అగ్రో ఫారెస్ట్రీ, సోలార్ వ్యవసాయం, రక్షిత సాగు, వాతావరణ అనుకూల వ్యవసాయం వంటి రంగాలపై కేంద్రీకృతం కావాలని మంత్రి సూచించారు. తెలంగాణ దేశంలోనే అత్యంత సురక్షితమైన గ్రామీణ పెట్టుబడి వాతావరణాన్ని అందిస్తోందని, రైతుల చెల్లింపు క్రమశిక్షణ, తక్కువ ఎన్‌పీఏలు, ప్రభుత్వ బలమైన మద్దతు కారణంగా గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర సంక్షేమం రెండు కళ్ళుగా
# ప్రజా ప్రభుత్వం ముందుకు..

మొదటి పేజీ తరువాయి...

కొనుగోలు చేశామని 2.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేస్తున్న తీరు అభినందనీయమన్నారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేశాయని అభినందించారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పని చేసి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలుపేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లా మంత్రిగా అన్నివేళల్లో అందుబాటులో ఉంటు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సహకారంతో తోడ్పడుతానని అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చ్ 6 నుండి జూన్ 9 వరకు నిర్వహించు కార్యక్రమాలను వివరించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ప్రారంభం నుండి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. శాఖల వారీగా సాధించిన ప్రగతిని డాక్యుమెంటరీ రూపంలో సభలో ప్రదర్శించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేశ్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల, రాయికల్ ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు అండగా ఉంటా

మొదటి పేజీ తరువాయి...

ఆధిపత్యం మత్స్య పారిశ్రామిక సంఘాలకు ఉంటుందని తెలిపారు. పండ్లు ఫలాలు కాయగూరలు విక్రయిస్తూ ముదిరాజ్ ఆడబిడ్డలు సోదరులు కాయ కష్టం చేస్తారన్నారు. ప్రభుత్వ పరంగా ముదిరాజ్ కులస్తులను ఆదుకోవడానికి ఆర్థికంగా సహాయం చేయడం ప్రధానం ప్రభుత్వాలు ఆలోచనకే పరిమితం అవుతున్నాయే తప్ప కార్యరూపంలో లేదన్నారు. చేప నారు సమయానికి అనుగుణంగా జూలై ఆగస్టులో పోస్తే వృద్ధి చెంది ఫలితం కనిపిస్తుందన్నారు. మత్స్య కార్మికులు వారికి వారే చేపనారు కోసుకుంటున్నారన్నారు. జగిత్యాల జిల్లాలో 750 చెరువులు, కుంటలు ఉంటే ప్రభుత్వపరంగా కేవలం 250 చేపనారు పోశారన్నారు. చేపనారు ప్రభుత్వపరంగా పోసి మధ్య దళారులకు లాభం చేకూర్చే కంటే చెరువు విస్తీర్ణతను పరిగనలోకి తీసుకొని మత్స్య పారిశ్రామిక సంఘాలకు ప్రత్యక్షంగా అందించినట్టయితే వారి సమయానికి అనుగుణంగా చేప నారు కొనుక్కొని చేపల వృద్ధి చేసుకొనే అవకాశం ఉంటుందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వానికి సూచనలు చేశామని, ఈ ప్రభుత్వానికి కూడా సూచన చేశామని, భవిష్యత్తులో రాబోయే సంవత్సరమైనా కానీ చేపనారుకు సంబంధించి చేప విస్తీర్ణతను పరిగణనలోకి తీసుకొని సహకార సంఘానికి అందించినట్లయితే వారు సమయ అనుగుణంగా నారు కొనుగోలు చేసుకుంటారన్నారు. ముదిరాజ్ అంటే వారియర్స్ గతంలో రాజ్యలేనటువంటి రాజులు ఎవరైనా కానీ సైనికులుగా పోరాటం చేసింది ముదిరాజ్ సోదరులని వెల్లడించారు. ధైర్య సాహసాలు కలిగిన కులస్తులు ముదిరాజ్ సోదరులు మాట అంటే మాట మీద నిలబడే వారు ముదిరాజ్ సోదరులు అని తెలిపారు. రైతులు గ్రామాలలో ఎంత ఇబ్బంది ధాన్యం అమ్ముకోవడానికి ఎంత సమస్య ఉత్పన్నం అవుతుందో తెలియనిది కాదని, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాన్ని లక్ష్యంగా తీసుకొని గ్రామీణ ప్రాంతంలో ఉండేటువంటి రైతు కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలన్నారు.

హబ్సిపూర్ ముదిరాజ్ సోదరులు పెద్దమ్మ తల్లి దీవెనలు అందింపచేయాలని, తనను ఆహ్వానించడం పెద్దమ్మ తల్లి దీవెనలు పొందే విధంగా కల్పింపచేసినందుకు హబ్సిపూర్ ముదిరాజ్ సోదరులకు అందరికీ కూడా జీవన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మ కమిటి చెర్మెన్ ముకుంద రెడ్డి కి సన్మానం



రుద్రంగి, మే 22, (ప్రజాకలం ప్రతినిధి) : వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనెజ్మెంట్ ఏజెన్సీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చెర్మెన్ తో పాటు 25 మంది కమిటి సభ్యులను నూతనంగా నియమించింది. చెర్మెన్ గా చందూర్తి మండలం రామరావుపల్లెకు చెందిన ముస్కు ముకుంద రెడ్డిని నియమించగా ఆయనను రుద్రంగి గ్రామానికి చెందిన ఆత్మ కమిటి సభ్యులు పిడుగు లక్ష్మీ – లచ్చిరెడ్డి, కట్కూరి దాసు, దేశవేణి శ్రీనివాస్ లతో పాటు రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులుగా అందరి మన్ననలు పొందిన ముస్కు ముకుంద రెడ్డిని ఆత్మ కమిటీ చైర్మన్ గా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియమించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ముకుంద రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

## సేంద్రియ వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



గొల్లపల్లి మే 22 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం వేణుగుమట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, పంటల సమగ్ర యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ ఎరువుల సమతుల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త కోలి భవ్య రైతులకు పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, జీవ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు నేల సారాన్ని కాపాడే విధానాలను వివరించారు. టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్ విశ్వవిద్యాలయం విడుదల చేసిన వరి రకాల ప్రత్యేకతలు, అధిక దిగుబడి సామర్థ్యం, సాగుకు అనుకూలమైన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈఓ సంధ్య మాటాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు , సేవలను వివరించారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాస్త్రవేత్తలను తమ పంటల సమస్యలపై ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మండల కేంద్రంలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టిన పోలీసులు


గొల్లపల్లి మే 22 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి నిషేధిత మాదక ద్రవ్యాల పై విస్తృత తనిఖీలు చేపట్టారు. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతు న్నాయి. ప్రతి మండలంలోని ప్రధాన ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, మండల కేంద్రంలో ని ప్రధాన కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ప్రత్యేక అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఆరోగ్యంతో పాటు కుటుంబ సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## రైతులు పొలాల్లో వరి కొయ్యలను కాల్చవద్దన్న పోలీసులు

### - ధర్మపురి మండల పరిధిలోని రైతులకు సూచించిన ఎస్సై జి మహేష్

ధర్మపురి, మే 22 : ( ప్రజా కలం ప్రతినధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండల పరిధిలోని రైతులు వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను కాల్చివేయవద్దని ధర్మపురి ఎస్ హెచ్ ఓ జి. మహేష్ హెచ్చ రించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు రహదారులపై పొగమంచు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎస్సై తెలిపారు. అలాగే వ్యవసాయ భూముల్లోని సూక్ష్మ జీవులు నశించి భూమి సార వంతం తగ్గిపోతుందని ఎస్ఐ జి మహేష్ పేర్కొన్నారు. వరి కొయ్యలను కాల్చడం వలన సమీపంలోని డ్రిప్ పైపులు, విద్యుత్ మోటార్లు, ఇతర వ్యవ సాయ పరికరాలు అగ్నికి ఆహుతయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా వరి అవశేషాల ను కాల్చకుండా ఇతర ప్రత్యా మ్నాయ పద్ధతులను అనుస రించాలని సూచించారు. ఎవరైనా వరి కొయ్యలను కాల్చినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధించ బడుతాయని ధర్మపురి ఎస్ హెచ్ ఓ జి. మహేష్ స్పష్టం చేశారు.



# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

### - కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

జగిత్యాల ప్రతినిధి మే 22 (ప్రజా కలం)

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం, పెగడపల్లి మండలంలోని బతికెపల్లి ఆరవెల్లి గ్రామల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో



పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, డిటి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నిఘా మరింత పటిష్టం

### - జిల్లాలో ఆకస్మికంగా పెట్రోలింగ్ వ్యవస్థను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల్ ప్రతినిధి మే 22 (ప్రజా కలం)

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ గారు జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రైతులు అధైర్య పడవద్దు చివరి గింజ వరకూ కొంటాం : మంత్రి అడ్లూరి



గొల్లపల్లి మే 22 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్, బోరు బావిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పండించిన రైతులు ఆందోళన చెందవద్దని జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం, మొక్కజొన్నను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలో ఈరబీ సీజన్ లో పెద్ద మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే 2.61లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశమని మిగిలిన ధాన్యం కొనుగోలు చేయడానికి నిత్యం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తున్న తాము సమస్యలను చూసి పారిపోయే పరిస్థితి లేదని సమస్య పరిష్కారం అయ్యే వరకు ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. తిరుమలాపూర్ గ్రామ రైతులు ఐక్యతతో సొసైటీని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ధాన్యము కొనుగోలుకు రైతులు సమిష్టిగా నిధులు సేకరించి స్థలం కొనుగోలు చేసినందుకు మంత్రి అభినందించారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకరిస్తానని రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మెన్ భీమా సంతోష్, మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి పురపాటి రాజి రెడ్డి,గురజాల బుచ్చిరెడ్డి, కాసా అంజలి గంగాధర్,గాదె హన్మండ్లు, జెల్ల అనిల్ కుమార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



జగిత్యాల ప్రతినిధి మే 22 (ప్రజా కలం)

ఫొటోలో కనిపిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం ఉదయం 06:00 గం.లకు జగిత్యాల పట్టణ శివారు నిజామాబాద్ రోడ్ లోని స్వప్న బార్, రెస్టారెంట్ సమీపంలో మృతదేహం లభ్యమైనదని టౌన్ సిఐ కరుణాకర్ విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం గుర్తు తెలియని డెడ్ బాడీగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు వెల్లడించారు. వ్యక్తి వివరాలు తెలిసిన 8712656815 స్టేషన్ హౌస్ ఆఫీసర్ జగిత్యాల పిఎస్ కు సమాచారం అందించాలని సిఐ కరుణాకర్ పేర్కొన్నారు.

## రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



జగిత్యాల ప్రతినిధి మే 22 (ప్రజా కలం)

జగిత్యాల మున్సిపల్ పార్క్ పక్క రోడ్ కు ఎట్టకేలకు మోక్షం లభించింది. పలుమార్లు రోడ్ వేసేందుకు పాలకులు చర్యలు చేపట్టిన ఏ కారణం చేతో ఆచరణ సాధ్యం కాలేదు. రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించగా రూ. 48 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణంను శరవేగంగా పూర్తి చేసి శుక్రవారంనాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లాంచనంగా రోడ్డును ప్రారంభించారు. సుదీర్ఘ కాలం పాటు గుంతల మయంగా మారిన ఈ రోడ్డుపై వాహన చోదకులకు, పాదచారులకు నరకప్రాయంగా మారింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చడం, పనులు చేపట్టిన కేవలం రెండు రోజుల్లోనే పూర్తి కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, టిపిపిపిసి సెక్రటరీ బండ శంకర్, కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారం గ్రామంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం, మే 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన సందినేని పవన్ తండ్రి సందినేని పెద్ది కొమురయ్య గురువారం రోజున రాత్రి మృతిచెందగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవా రం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన మంత్రి పెద్ది కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. పెద్ది కొమురయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పంబాల ఉపకులానికి చట్టబద్ధమైన న్యాయం జరగాలి

### ఎస్సీ పంబాల కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యంపై ఆందోళన - రాష్ట్ర ఎస్సీ పంబాల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవ తిరుపతి

పెద్దపల్లి,మే 22:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను అమలు దిశగా ముందుకు తీసుకెళ్లడం స్వాగతార్హమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ పంబాల సంఘం రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు దేవ తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ వన్ మెన్ కమిషన్ నివేదిక ఆధారంగా 57 ఉపకులాల అంశాలను పరిశీలిస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ ఎస్సీ వర్గీకరణ అక్టోబర్ 15-2025 గ్రూప్-1 సీరియల్ నంబర్-6లో ఎస్సీ పంబాల ఉపకులాన్ని పొందుపరిచిన విషయం తెలిసిందేనని గుర్తుచేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర కాలంలో మరియు ఆ తర్వాత కూడా వర్గీకరణ అమలులో లేకపోవడంతో అన్ని ఉపకులాలు ఒకే ఎస్సీ వర్గంగా పరిగణించబడ్డాయని,ఆ సమయంలో ఎమ్మార్వో స్థాయిలో మాల,మాదిగ తదితర ఉపకులాల పేర్లపైనే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయబడ్డాయని వివరించారు. అనంతరం 2014లో అప్పటి ప్రభుత్వం సంచార జాతుల కుల ధ్రువీకరణ పత్రాలను కేవలం ఆర్డీవో అధికారుల ద్వారానే జారీ చేయాలని జీవో ఇచ్చిందని,అయితే ఆర్డీవో ఆఫీసులు సుదూర ప్రాంతాలలో ఉండటం వల్ల,అందుబాటులో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ నుండే మాల ఆశ్రిత కులమైన పంబాల వారు మాల కులంగానే ధ్రువీకరణ పత్రాలు పొందారని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ జరగకముందు 59 కులాలు 15 శాతం రిజర్వేషన్‌తో ఉమ్మడిగానే ఉన్నాయని, పంబాల కులానికి గుర్తింపు లేని ఆనాటి పరిస్థితుల్లో మాల కుల ధ్రువీకరణ పత్రం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి



ఉపకులానికి చట్టబద్ధమైన, రాజ్యాంగ బద్ధమైన న్యాయం జరగాల్సిన అవసరం ఉందని దేవ తిరుపతి నొక్కిచెప్పారు. అయితే రాష్ట్రంలోని హనుమకొండ జిల్లా,ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ఎస్సీ పంబాల కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో గత ఏడాది నుండి ఆలస్య ధోరణి కనిపించడం ఆందోళన కలిగిస్తోందని ప్రముఖ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గడ్డం విష్ణువర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారన్నారు. జిల్లా స్థాయి పరిశీలన కమిటీలు పలుమార్లు సమావేశమైనప్పటికీ, పంబాల ఉపకులానికి సంబంధించిన అంశాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవడంలో జాప్యం కొనసాగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ షమీం అత్తర్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యటించి సామాజిక,చారిత్రక,వృత్తి ఆధారాలను సమగ్రంగా అధ్యయనం చేసి సమర్పించిన నివేదికపై కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికార యంత్రాంగం పూర్తి అవగాహనతో స్పందించి, చట్టబద్ధంగా తగిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి,పెండింగ్‌లో ఉన్న ఎస్సీ పంబాల కుల ధ్రువీకరణ పత్రాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు,రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి,ఎస్సీ పంబాల ఉపకులానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో ఏ ఉపకులానికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం పారదర్శక విధానంతో ముందుకు సాగాలని,పంబాల ఉపకులంతో పాటు ఇతర 57 ఉపకులాల వాస్తవ పరిస్థితులను గుర్తించి తగిన నిర్ణయం తీసుకోవాలని దేవ తిరుపతి కోరారు.

ప్రజా కలం
శనివారం, మే 23, 2026

## రాజకీయ తప్పిదమే

'ఉత్తమ భావాలు అన్ని వైపుల నుంచి రావాలి' అని విశ్వసించిన మన పూర్వీకులు అభివృద్ధిపరిచిన జ్ఞాన వ్యవస్థలను గుడ్డిగా ఆరాధించడమో లేదా పూర్తిగా తిరస్కరించడమో జరుగుతోంది. ఇవి ఆలోచనారహిత వైఖరులు. భారతీయ జ్ఞాన వ్యవస్థల పట్ల అటువంటి ప్రతిస్పందనలు వివేకవంతమైనవి కావని ఇటీవలి రెండు నూతన పుస్తకాలు సూచించాయి. పురాతన భారతీయుల శాస్త్రీయ విజ్ఞానాన్ని, తాత్విక భావప్రవంతిని అల్లా టప్పా గా భావించకుండా గంభీరమైన మేధో నిబద్ధతతో మనం వాటిని శోధించి తీరాలని కూడా ఆ పుస్తకాలు నొక్కి చెప్పాయి. ఈ మేధా కర్తవ్యాన్ని ఎలా చేయాలో, ఎలా చేయకూడదో కూడా అవి నిర్దేశించాయి. భారతీయ ఉన్నత విద్యా జగత్తులో ఇప్పుడు విస్తృతంగా చర్చిస్తున్న విషయం భారతీయ జ్ఞాన వ్యవస్థలు (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్-- ఐకేఎస్). ప్రతి విశ్వవిద్యాలయమూ ఐకేఎస్ సంబంధిత సదస్సును నిర్వహించి దాని వివరాలను సచిత్రంగా, సవివరంగా తమ వెబ్‌సైట్‌పై ఉంచుతున్నది. విద్యావేత్తలూ పురాతన భారతీయ జ్ఞాన సంచయంలో ఒక వినూత్న సత్యాన్ని ఆవిష్కరించేందుకు ఆరాటపడుతున్నారు. తమ పరిశోధనా కృషి, ఐకేఎస్ మధ్య ఉన్న సంబంధాన్ని సగర్వంగా చెప్పుకుంటున్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలపై ఉన్నత విద్యా ప్రపంచంలో వెల్లివిరుస్తున్న ఈ అభిమానం సహజమైనదేనా? మేధో అంతః ప్రేరణల జనితమేనా? కాదు, కానే కాదు. ప్రభుత్వం పురికొల్పిన విద్యాసక్తి అది. పురాతన భారతీయుల జ్ఞానాన్ని ఆధునిక పాఠ్యాంశాలలో భాగంగా చేసేందుకై భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధన, బోధనను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వం పనిగట్టుకుని ప్రోత్సహిస్తున్న భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధనా కార్యకలాపాల ప్రహసనంపై తీవ్ర విమర్శనాత్మక ప్రతిస్పందనలు అనివార్యంగా వ్యక్తమవుతున్నాయి. దేశ ప్రజల్లో 'వైజ్ఞానిక దృక్పథం'ను పెంపొందించాలని అభిలషిస్తున్నవారు పురాతన భారతీయ జ్ఞానం అశాస్త్రీయమైనదని, అర్థరహితమైనదని కొట్టివేస్తున్నారు. జ్ఞాన సంప్రదాయాలకు ప్రభుత్వం అంత ప్రాధాన్యమివ్వడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. కుల వ్యవస్థను వ్యతిరేకించేవారు బ్రాహ్మణీయ ప్రపంచ దృక్పథాన్ని సమస్త భారతీయులపై రుద్దే ప్రయత్నమే ఐకేఎస్‌ను ప్రోత్సహించడమని నిరసిస్తున్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారు నిరంకుశ పాలనా ధోరణులపై నిరసన ప్రబలకుండా అదుపు చేసేందుకే ఐకేఎస్ పేరిట మిథ్యా జాతీయ స్వాభిమానాన్ని పెంపొందిస్తున్నారని దుయ్యబడుతున్నారు. ఐకేఎస్‌కు అనుకూలంగా ప్రభుత్వం ఎంత ఎక్కువగా వాదిస్తే ప్రగతిశీల, ఉదారవాద విద్యావంతులు అంత ఎక్కువగా భారతీయ జ్ఞాన వ్యవస్థ అనే భావనను పరిహసిస్తున్నారు. ప్రభుత్వ వాదన ఎలా ఉన్నప్పటికీ ఐకేఎస్‌ను ఈ విధంగా అపహసించడం, తిరస్కరించడం తీవ్ర మేధాపరమైన, రాజకీయ తప్పిదమే అవుతుంది, సందేహం లేదు. సరే, ఆధునిక మానవ జ్ఞానచరిత్ర తన స్వీయ చరిత్రే అని పాశ్చాత్య ప్రపంచం భావిస్తోంది. మానజ్ఞానానికి ఏకైక భండారం తమ మేధ అని పాశ్చాత్య దేశాలు మిడిసిపడుతున్నాయి. అహంకరిస్తున్నాయి. ఇది పూర్తిగా చారిత్రక అసంబద్ధం. ప్రాచ్య ప్రపంచం ముఖ్యంగా భారతదేశం ఆ అసంగతాన్ని ఎలా విశ్వసిస్తుంది? సహిస్తుంది? తాము పుట్టి పెరిగిన మాతృభూమి జ్ఞాన వనరులు, మేధో సంప్రదాయాలపై రేపటి తరాలకు అవగాహన లేకుండా చేయడం సాంస్కృతిక వినాశనానికి దారితీస్తుంది. వేల సంవత్సరాల భారతీయ సాంస్కృతిక, నాగరికతా వారసత్వాన్ని మరచిపోవడం లేదా వాటికి దూరమవడం నిస్సందేహంగా రాజకీయ తప్పిదం అవుతుంది. వలసపాలన నుంచి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న నాటి నుంచి మన మేధా సంప్రదాయాలను ఉపేక్షించామన్న గర్హనీయ వాస్తవాన్ని అంగీకరించడం ద్వారా భారతీయ జ్ఞాన వ్యవస్థలతో మన బాంధవ్యాన్ని అధునాతనం చేసుకోవడం ప్రారంభమవ్వాలి. భావాలలో స్వరాజ్య సాధనకు సంబంధించిన అజెండాలో భారతీయ జ్ఞానవనరుల పునరుద్ధరణ, పునర్నిర్మాణం అంతర్భాగమవ్వాలి. మేధోపరమైన, సాంస్కృతిక స్వీయ నిర్ణయాధికారమే నిజమైన స్వాతంత్ర్యం అనేది మనం విస్మరించకూడదు. ఐకేఎస్‌తో సమస్య దాని మౌలిక భావన కాదు, దాని రూపకల్పనే అని చెప్పక తప్పదు భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధనకు ప్రభుత్వం నిర్దేశించిన విధానం భావనాత్మకంగా లోపభూయిష్టమైనది. దానికి సమగ్ర దృక్పథం కొరవడింది. పైగా పలు కుదింపులతో దాని పరిధి సంకుచితమయింది. భారతీయ జ్ఞాన వ్యవస్థలను ప్రాచీనకాలపు అవశేషాలుగా పరిగణించడం మొట్టమొదటి పెద్ద కుదింపు. సజీవ, చైతన్యశీల భారతీయ జ్ఞాన సంప్రదాయాలు పురాతన యుగాలలో మాత్రమే వర్ధిల్లాయా? సుదూర గతంపైన మాత్రమే దృష్టి సారించడం రెండో కుదింపు. ముస్లిం, బ్రిటిష్ పాలనా యుగాలలో సమున్నతంగా జరిగిన మేధో కృషిని ఐకేఎస్ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. జ్ఞాన వ్యవస్థలను కేవలం రాతపూర్వక గ్రంథాలకే పరిమితం చేయడం మూడో కుదింపు. వ్యవసాయం, నేత కార్మికులు, చేతి వృత్తుల వారి దైనందిన కార్యకలాపాలలో నిక్షిప్తమై ఉన్న ఆచరణాత్మక, నిగూఢ జ్ఞానాన్ని విస్మరించడం సమంజసం కాదు. గ్రామీణ సమాజాలలో నేటికీ ఆ జ్ఞాన సంప్రదాయాలు ప్రయోజనకరంగా వర్ధిల్లుతూనే ఉన్నాయి. వాటిని ఉపేక్షిస్తే నష్టం వాటిల్లేది ఎవరికి? ఐకేఎస్ పరిగణనలోకి తీసుకుంటున్న పురాతన గ్రంథాలు పూర్తిగా బ్రాహ్మణీయ మేధో సంప్రదాయానికి చెందినవే కావడం నాలుగో కుదింపు. ప్రాంతీయ, దేశీ సంప్రదాయాలను శోధించక పోవడం సరికాదు. భారతీయ జ్ఞాన వ్యవస్థలను ఆధునిక పాశ్చాత్య ప్రమాణాలు, దృక్కోణాల పరంగా మూల్యాంకనం చేయడం ఒక పెద్ద పొరపాటు. ఇది సత్యావిష్కరణకు ఎలా దోహదం చేస్తుంది? సరే, ఇప్పుడు నేను తొలుత ప్రస్తావించిన రెండు కొత్త పుస్తకాల గురించి వివరంగా నివేదిస్తాను. వాటిలో మొదటిది 2025లో ప్రచురితమైన 'భారత్ కి సారస్వత్ సాధన'. భారతీయ మేధో సంప్రదాయాలతో మనం మమేకమయ్యే మార్గాన్ని ఇది నిర్దేశించింది. రచయిత రాధా వల్లభ్ త్రిపాఠి మన కాలపు ప్రముఖ సంస్కృత విద్వజ్జుడు. సంస్కృత భాషలోని వందకు పైగా సాహిత్య, తాత్విక ఉద్గ్రంథాలకు అనువాదాలు చేశారు, విపుల వ్యాఖ్యానాలు వెలయించారు. క్రీస్తుపూర్వం 1000 సంవత్సరం నుంచి క్రీ.శ. 20వ శతాబ్ది దాకా 19 మంది మహాకవులు, మహాదార్శనికుల మేధో కృషి గురించి విపులంగా వివరించిన పుస్తకమే 'భారత్ కి సారస్వత్ సాధన'. భారతదేశంలో జ్ఞానం, సాహిత్య సృష్టి ఎలా సాగిందో త్రిపాఠి నేటి పాఠకులకు సుబోధకం చేశారు. సమాజానికి మేధస్సును, నైతికతను అందించిన మహాకవులు, దార్శనికుల రచనల పాధాన్యాన్ని, వర్తమాన ప్రాసంగికతను వివరించారు. ఈ క్రమంలో కొన్ని ఇబ్బందికరమైన సత్యాలను కప్పిపుచ్చేందుకు ఆయన ప్రయత్నించలేదు. ఇది గమనార్హం, ప్రశంసనీయం. పాశ్చాత్య సంస్కృత విద్వాంసులను గౌరవిస్తూనే వారి మేధా కృషిని నిశితంగా పరిశీలించారు. తన అభిప్రాయాలను నిష్కర్షగా తెలిపారు. భారతీయ జ్ఞానసంప్రదాయాల పట్ల తన ప్రగాఢ అభిమానాన్ని వ్యక్తం చేస్తూనే ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఐకేఎస్ ప్రాజెక్టులో భాగమయ్యేందుకు ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. రెండో పుస్తకం 'అల్లమ ప్రభు అండ్ శైవ ఇమాజినేషన్'. ఇది కూడా 2025లోనే ప్రచురితమైనది. భారతీయ మేధా చరిత్రలో మరొక ముఖ్యభాగమైన బ్రాహ్మణేతర, సంస్కృత భాషాయేతర సంప్రదాయాలపై ఈ పుస్తకం దృష్టి నిలిపింది. రచయిత డీఆర్ నాగరాజ్ కన్నడ మేధావి. స్వతంత్ర భారతదేశంలో సమగ్ర సాంస్కృతిక విమర్శకులలో ఆయన అగ్రగణ్యుడు. నాగరాజ్ కన్నడంలో రాసిన ఆ పుస్తకం ఆయన మరణానంతరం 1999లో ప్రచురితమయింది. రెండున్నర దశాబ్దాల అనంతరం ఆ కన్నడ పుస్తకానికి ఎన్ఎస్ గండూర్ ఆంగ్లానువాదం వెలువడింది. 12వ శతాబ్ది వీరశైవ ఉద్యమంలో ప్రముఖ వచనకారుడు అయిన అల్లమ ప్రభు గురించిన పుస్తకమిది. కవిగా, తాత్వికుడుగా అల్లమ ప్రభు విశిష్టతను వివరించడంలో భారతీయ సాహిత్య తత్వశాస్త్ర చరిత్ర రచనా రీతులు అట్టడుగు వర్గాల వారి ఆలోచనా శైలులను విస్మరించడాన్ని నాగరాజ్ విమర్శించారు. భావ చిత్రాలు, రూపకాలంకారాలతో అల్లమ ప్రభు మొదలైన అణగారిన వర్గాల విద్వజ్జుల విశిష్ట దేశీయ కల్పనా ప్రతిభను సంప్రదాయ పండితులు గుర్తించలేదని నాగరాజ్ నిక్కచ్చిగా చెప్పారు. పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాన్ని కాకుండా కశ్మీర్ తాత్వికుడు అభినవగుప్త శైవ మీమాంస సంప్రదాయాల ఆధారంగా అల్లమ ప్రభు వచనాలను నాగరాజ్ పరిశీలించి వాటికి వినూత్న భాష్యాలు చెప్పారు. త్రిపాఠి, నాగరాజ్‌ల పుస్తకాలలో సువ్యక్తమైన దృక్పథంతో భారతీయ జ్ఞాన వ్యవస్థలను మనం శోధించవలసిన అవసరమున్నది. సమ్మిళిత, దూర దృష్టితో కూడిన విధానం మన అధ్యయనాలకు ప్రాతిపదిక కావాలి.

# రైతుల సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత దూషణలు సరికాదు



### - పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్

పెద్దపల్లి,మే 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గంలో వరి,మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే,అధికార పార్టీ నాయకులు సమస్యలను పక్కనబెట్టి ప్రతీకార రాజకీయాలకు, వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ నాయకుల వైఖరికి నిరసనగా పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వరి,మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మండిపడ్డారు.ఐకేపీ,పీఏసీఎస్, మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు గత 30 రోజులుగా పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో తరుగుదల పేరుతో రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని, కొన్ని చోట్ల అధిక తూకాలు వేస్తూ దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు.కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందడమే కాకుండా,రైతులకు సరిపడా బార్దాన్ సంచులు కూడా అందించడం లేదన్నారు.ముఖ్యంగా పెద్దపల్లి మార్కెట్ కమిటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోళ్ల కోసం వేలిముద్రలు వేసే ప్రక్రియ సక్రమంగా లేకపోవడంతో,వృద్ధులు,మహిళలు అనే తేడా లేకుండా రైతులు రాత్రింబవళ్లు డీసీఎంఎస్ గోదాముల వద్ద కాపలా కాయాల్సి వస్తోందని తెలిపారు.వర్షాలు పడితే ఎక్కడ పంట పాడవుతుందోననే భయంతో రైతులు ఉదయం నుంచే క్యూలలో నిలబడి తీవ్ర అవస్థలు పడుతున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి తరుగులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే, దానికి సమాధానం చెప్పలేని కాంగ్రెస్ నాయకులు దిగజారుడు రాజకీయాలకు దిగారని విమర్శించారు.కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద దాసరి మనోహర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,దానికి నిరసనగానే తాము ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేసినట్లు స్పష్టం చేశారు.రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం, హరితహారం,మౌలిక వసతుల కల్పన, పట్టణాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం విశేషంగా కృషి చేశారని,ఆయన చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరని గుర్తుచేశారు.రైతులకు న్యాయం చేయకుండా దిష్టిబొమ్మల రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని,ఒక మాట అంటే వంద మాటలతో సమాధానం చెబుతామని హెచ్చరించారు.ఒక దిష్టిబొమ్మ కాల్చితే ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని,అయితే తమ ప్రధాన లక్ష్యం ప్రతీకారం కాదని, రైతులకు న్యాయం జరగడమేనని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒత్తిడులు,బెదిరింపులను ఎదుర్కొన్నామని,ఇలాంటి భయభ్రాంతులకు లొంగే ప్రసక్తే లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో,దాసరి మనోహర్ రెడ్డి సారథ్యంలో ప్రతి గింజ కొనుగోలు పూర్తి అయ్యే వరకు,రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఉప్పు రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, వెన్నం రవీందర్,పూదరి చంద్రశేఖర్,రెవెల్లి స్వామి,కేధం కిషోర్, శిరవేణి లవన్ కుమార్,కనుకుర్తి కార్తీక్, ముఖీమ్,ఫహీం,పల్లె మధు,రేండ్ల నాగరాజ్, ఖాదర్,ఆదిల్ ఖాన్,అజార్,మంజూరు, అథార్,కుక్క మనోజ్,చొప్పరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యేకు లేదు

### గత పదేళ్ల దాసరి పాలన అంతా వనరుల విధ్వంసమే - బీఆర్ఎస్ పుట్టుకతోనే అబద్ధాల పార్టీ - కాంగ్రెస్ నేతల మండిపాటు

పెద్దపల్లి:మే22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గత పదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా విధ్వంసం చేసి,వనరులను కొల్లగొట్టిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణారావు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ళ మల్లయ్య,బిరుదు రాధాకృష్ణ,బిరుదు కృష్ణ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు కూర మల్లారెడ్డి,మినుపాల ప్రకాష్ రావు,మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే అబద్ధాల పార్టీ అని,ఓటమి భయంతో రెండున్నరేళ్లు కుంభకర్ణ నిద్ర పోయిన మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజల్లో ఉనికి చాటుకోవడానికి కల్లిబొల్లి కబుర్లు మాట్లాడడం హేయమైన చర్య అని మండిపడ్డారు.గత పదేళ్ల దాసరి పాలనలో జరిగిన అవినీతిని తాము ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తూ గ్రామ గ్రామాన గుడుల్లో ప్రమాణం చేయడం కాదని,ధైర్యముంటే పెద్దపల్లి నడిబొడ్డున ఉన్న ముత్యాల పోచమ్మ ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని బహిరంగ సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వనరుల దోపిడీని తాము పేపర్ రూపంలో నిరూపిస్తామని,ఒకవేళ నిరూపించకపోతే కాంగ్రెస్ శ్రేణులమంతా ముక్కు భూమికి రాసి క్షమాపణ చెబుతామని సవాల్ చేశారు. దీనికి ఏ తేదీన వస్తావో తేల్చుకోవాలని అడిగారు.గత ప్రభుత్వ హయాంలో సాగిన అక్రమాలను ఎండగడుతూ ఆనాడు నియోజకవర్గంలో ఇసుక కావాలన్నా రూ.3వేల నుండి రూ.4వేల వసూలు చేసి పేదలను ఇబ్బంది పెట్టారని,లారీలతో హైదరాబాద్‌కు అక్రమంగా తరలించి దొరికిపోయిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదని ఆరోపించారు.ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదలకు ఉచితంగా ఇసుక, మట్టి సరఫరా అవుతుంటే చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.గత హయాంలో సుల్తానాబాద్ నుండి పంచాయతీరాజ్,ఆర్అండ్‌బి,ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాలతో పాటు కనీసం పోస్ట్‌మార్టం గది లేకుండా తరలించేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవతో మళ్లీ పోస్ట్‌మార్టం గదిని నిర్మించి,రెవెన్యూ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను



అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు.నియోజకవర్గంలో కేవలం 30 శాతం కొనుగోళ్లు జరిగాయన్న ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపారేస్తూ,ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిందని,కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కల్లాల వద్ద ఉండి రైతులకు అండగా నిలిచారని స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న విజయ రమణారావు నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందని,ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి,గంజానవేణి సదయ్య,రామిడి తిరుపతి రెడ్డి,గాజుల రాయమల్లు,దుగ్యాల సంతోష్ రావు,శ్రీగిరి శ్రీనివాస్,ధాన్యకు దామోదర్ రావు,చిలుక సతీష్,మంథని నర్సింగ్,తూముల సుభాష్,అరుకూరి సంతోష్,అర్షణపల్లి వెంకటేష్ రావు,ఆలా సుమన్ రెడ్డి,రెడ్డి రజని కాంత్,ముడుసు సమ్మిరెడ్డి,జడల రాజు,పూదరి మహేందర్,దొడ్డుపల్లి జగదీష్,పురెళ్ల సుధాకర్,అన్నీడి భాస్కర్ రెడ్డి,పాగల శ్రీకాంత్,సుధామల్ల ఆమరీష్, మొలుగురి కామల్,ఎండి.నదీమ్,ఆదిల్ ఖాన్ యపా,సూత్రం పరమేష్,పన్నాల రాములు,నర్ల కుమార్,వంశీ రావు, అమ్మరిశెట్టి రాకేష్,ఈర్ల శంకర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్సంటేజీల కోసమే ఇరు నేతల వీధి భాగవతాలు

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం



పెద్దపల్లి,మే 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)


పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిల మధ్య గత కొన్ని రోజులుగా సాగుతున్న పరస్పర ఆరోపణలు, రాజకీయ డ్రామాలను తక్షణమే ఆపాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లె సదానందం మాట్లాడుతూ నియోజకవర్గంలోని కీలకమైన ప్రజా సమస్యలను,రైతాంగ ఇబ్బందులను పూర్తిగా గాలికి వదిలేసి,మట్టి,ఇసుక మైనింగ్ మాఫియా పర్సంటేజీల కోసమే ఇద్దరు నేతలు ఒకరినొకరు దొంగలంటూ విమర్శించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో వీరిద్దరి మధ్య ఉన్న అంతర్గత ఒప్పందాలు ముగియడం వల్లే ఇప్పుడు ఈ వీధి భాగవతాలు మొదలయ్యాయని,దేవుళ్ల దగ్గరకు వెళ్లి ప్రమాణాలు చేయడం కాకుండా తాము మైనింగ్ చేసిన స్థలాల వద్దకు వచ్చి ప్రమాణాలు చేయాలని సవాల్ విసిరారు. గతంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మంథని ఫ్లైఓవర్ పనులు ఏడాదిలోనే పూర్తయ్యాయని గుర్తు చేసిన బీజేపీ నాయకులు,గత ఐదేళ్లుగా మనోహర్ రెడ్డి,ప్రస్తుతం రెండున్నరేళ్లుగా విజయరమణారావు అధికారంలో ఉన్నప్పటికీ కూనారం రోడ్డు,హనుమంతునిపేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు.ఒకవైపు మౌలిక వసతుల పనులు అసంపూర్తిగా ఉంటే,మరోవైపు పెద్దపల్లి పట్టణ మెయిన్ బజార్‌లో రోడ్డు విస్తరణ పేరుతో 60 ఫీట్ల మేర దుకాణాలను తొలగించి చిన్న,చిరు వ్యాపారస్తుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విస్తరణను 40 లేదా 50 ఫీట్లకు పరిమితం చేసి, బాధితులకు తక్షణమే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో కేవలం ఒకే ఒక తూకం కాంటా ఉండటం వల్ల ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, మార్కెట్‌లోని వే బ్రిడ్జ్ పనిచేయడం లేదని ఎండగట్టారు.రైతులకు కనీసం గన్నీ సంచులు,తాగునీటి సదుపాయం కూడా కల్పించడంలో ఈ ప్రజాపాలన ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు.ఇకనైనా స్వార్థ రాజకీయాలు పక్కనబెట్టి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు పెద్దపల్లి జిల్లాను బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు,భూషణవేణ శ్రీనివాస్ గౌడ్,జంగా చేక్రదర్ రెడ్డి,గానబోయిన రాజేందర్,పర్శ సమయ్య,శివంగారి సతీష్,మొర మనోహర్,ప్రమోద్, రమేష్,బండ కరుణాకర్,తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### -బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష
### - జై యుగం కప్ క్రికెట్ టోర్నీ విజేత 34వ వార్డు..రన్నరప్ 14వ వార్డు జట్టు

పెద్దపల్లి,మే22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలిస్తూ,నియోజకవర్గ వ్యాప్తంగా జ్యోతిబా ఫూలే-అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుంది.బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్ పెద్దపల్లి మండలంలోని మదర్ థెరిస్సా కళాశాల మైదానంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది.మండల స్థాయి ఫైనల్ మ్యాచ్‌లో 34 మరియు 14 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.మైదానమంతా క్రీడాకారుల కేరింతలు,అభిమానుల కోలాహలంతో సందడిగా మారింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో 34వ వార్డు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి,విన్నర్స్ షీల్డ్‌తో పాటు రూ.10వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. రన్నరప్‌గా నిలిచిన 14వ వార్డు జట్టు షీల్డ్ మరియు రూ.5వేల నగదును గెలుచుకుంది.ఈ వేడుకకు జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని,అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని కలుపుతూ గత నెల రోజులుగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఆదవ్ (బాబీ),శ్రవణ్,అసెంబ్లీ సమన్వయకర్తలు అబ్దుల్ మాలిక్, ఎం.శేఖర్,20వ వార్డు కౌన్సిలర్ రాజేష్, సభ్యులు రాహుల్,హరీష్,ప్రదీప్,ఎ.రాజేందర్, శ్రవణ్,సాగర్,ఫిరోజ్,రెహమాన్,రిజ్వాన్,క్రీడా కారులు,తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ



మల్హర్ , మే 22 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని కొయ్యుర్ గ్రామంలో ఇటీవల మరణించిన తోట బాల లక్ష్మక్క కుటుంబ సభ్యులను కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ శుక్రవారం పరామర్శించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, శీను బాబుల ఆదేశాల మేరకు ఆమె బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తా, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటేష్, యూత్ అధ్యక్షులు లాకావత్ రాజేందర్, మాజీ యూత్ అధ్యక్షులు పెరుమండ్ల మల్లేష్, హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు కోమటి లచ్చన్న, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, సిద్ది శంకర్, సుంకే వెంకటి, అరవండి మల్లేష్, వేల్పుల రాజేందర్, నీరటి విష్ణు, తోట లక్ష్మణ్, బిస్కుల అశోక్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించాలని

## కొయ్యూరులో వి.ఓ.ఏల ధర్నా

మల్హర్, మే 22 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల



శ్రీ లక్ష్మీ మండల సమైక్య కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామైక్య సంఘ సహాయకులు విఓఏలు ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక దీక్షలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెర్ప్ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. గౌరవ వేతనం కాకుండా నెలకు రూ. 20,000/- కనీస వేతనం ఇవ్వాలని, అర్హులైన వారికి సిసిలు గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. 58 ప్రభుత్వ ఉత్తర్వుల జీవో సవరించాలని, రూ. 20 లక్షల ఉచిత ఆరోగ్య, సాధారణ బీమాతో పాటు విధులకు ట్యాబ్ సౌకర్యాలు, స్పష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని విఓఏలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ళ అవకతవకలపై

## రీ-సర్వే చేయాలి





మల్హర్, మే 22 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని కోడంపేటలో ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక పారదర్శకంగా జరిగిందంటూ సర్పంచ్ భర్త సరిన్ రావు చేసిన వ్యాఖ్యలను మాజీ ఎంపిటిసి ఏనుగు నాగరాణి-లక్ష్మి నారాయణ తీవ్రంగా ఖండించారు. కమిటీ ఎంపిక చేసిన జాబితా నుండి పేర్లను తానే తొలగించానని ఒప్పుకోవడం ద్వారా ఆయన కమిటీని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మా మాట వింటేనే ఇళ్ళు వస్తాయి అనడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ ఎంపికలో అక్రమాలపై రీ-సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి లబ్ధిదారుల అసలు పేర్లను బయటపెట్టి, అర్హులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆకేరు వాగు సమీపంలో రాత్రి వేళలో అక్రమ ఇసుక తవ్వకాలు

**- అధికార బలంతో ఫిర్యాదారానికి భయబ్రాంతులకు గురి చేసుకున్న వైనం**

**- ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించని పోలీసు, రెవెన్యూ అధికారులు**

**- వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయాలని ఫిర్యాదారుడి మొర**

( వరంగల్/ పర్వతగిరి ) మే 22, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన బానోత్ యాకుబ్ తన పట్టా భూమిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కల్లెడ శివారు ఆకేరు వాగు సమీపంలో ఉన్న తన భూమిలో గ్రామ సర్పంచ్ సహా కొందరు



వ్యక్తులు జేసీబీ సహాయంతో రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అక్రమ కార్యకలాపాల్లో గ్రామ సర్పంచ్ ధర్మసోత్ తిరుపతి, బానోత్ నవీన్, బానోత్ పూల్‌సింగ్ తదితరులు పాల్గొంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని యాకుబ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, అక్రమ ఇసుక దందా విషయాన్ని బయటపెడుతున్నందుకు తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని, ఇంట్లో మహిళలను అసభ్య పదజాలంతో దూషించి కర్రలు, గొడ్డళ్లతో భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. ప్రాణభయంతో కుటుంబ సభ్యులు ఇంట్లోనే దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఘటనపై పోలీసులు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

## కోనరావుపేట గ్రామంలో ఈతవనం దగ్ధం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 22 (ప్రజా కలం) మండలంలోని కోనరావుపేట గ్రామ మాలిక్ సాహెబ్ గుట్ట వెనుక గల 5 ఎకరాల్లో, కోనరావుపేట శివారులోని సిరికొండ రోడ్డు లో ఉన్న 6 ఎకరాల్లో ఈత వనం అగ్నిప్రమాదం గురి అయ్యింది. ఈ ప్రమాదంలో దాదాపు 2000 ఈత చెట్లు కాలిబూడిదయ్యాయి. పక్కన వున్నా రైతులు వారి కొయ్యలకు నిప్పంటించడం వలన సంఘటన చోటుచేసుకుంది. ఈత చెట్లు కాలి పోవడం వలన నేడు గీతా కార్మికులు రోడ్డున పడ్డారు. గీత కార్మికుల ఉపాధి దెబ్బ తిన్నదని, వారిని ఆదుకోవాలని పలువురు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే సంఘటనకు సంబంధించి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈత వనాన్ని సందర్శించి మంటల్లో కాలిపోయిన చెట్లను చూసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మారు గంగారెడ్డి, ఉప సర్పంచ్ జక్కని పరందాములు, మిట్టపెల్లి భూమేశ్, ఆబ్కారీ సిఐ, గ్రామ పట్వారీ గంగారామ్ తదితరులు కాలిపోయిన ఈతవనాన్ని సందర్శించారు







## దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ: - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ మే22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమఅవుతామని తెలిపారు.

ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"తో జిల్లా అభివృద్ధికి బాటలు:



### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ మే22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, విద్య, వైద్యం, 'అరైవ్ అలైవ్', రైతు వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్లు దత్తాద్రి, అంకం మౌనిక,మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్



( వరంగల్/ పర్వతగిరి ) మే 22, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మంతుర్తి చంద్రమ్మ అనారోగ్యంతో ఎంజీఎం ఆస్పత్రిలో మృతిచెందగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి, తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయిన చిరబోయిన అరుణ గారి పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి అర్థిక సహాయం అందించిన పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, దేవస్థాన డైరెక్టర్ దారం పూర్ణచందర్, చింతకుంట్ల రమేష్, చిధురు తిరుపతి, చిధురు మల్లేష్, బుద్దే కుమారస్వామి, చెనమాల నర్సయ్య, నరెడ్ల సూరయ్య, చింతకుంట్ల అజయ్ రావు, మండ జగన్, జంగా సాంబయ్య తధితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూత్ లీడర్షిప్ సదస్సు

నిర్మల్ : "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. "యూత్ లీడర్ షిప్ సమ్మిట్" అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, దేశ రాజకీయాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

## మానవ సేవే మాధవ సేవ-డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

శ్రీకాళహస్తి: భానుడి భగభగలతో నిప్పుల కొలిమిని తలపిస్తున్న వేసవి ఎండల్లోనూ.. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే ముక్కంటి భక్తుల సేవలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో, పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుండి భక్తులకు ఉపశమనం కలిగించడమే ధ్యేయంగా ఆయన బుధవారం శ్రీకాళహస్తిలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఉష్ణోగ్రతల హెచ్చరికల నేపథ్యంలో అండగా...ప్రస్తుత ఈ నెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ తీవ్రమైన ఎండ వేడిమి వల్ల శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులు, కాలినడకన వచ్చే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు తక్షణమే స్పందించి, భక్తుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చారు. 536 మందికి చల్లటి మజ్జిగ పంపిణీశ్రీకాళహస్తి ఆలయ పరిసర ప్రాంతాలలో ఎండ వేడిమి నుండి ఉపశమనం కల్పించేందుకు ఆయన స్వయంగా నిలబడి భక్తులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సుదీర్ఘ సేవా కార్యక్రమంలో సుమారు 536 మంది ముక్కంటి భక్తులకు, పాదచారులకు చల్లటి మజ్జిగను అందించి వారి దాహార్తిని తీర్చారు. నిప్పులు చెరుగుతున్న ఎండలో అమృతం లాంటి చల్లటి మజ్జిగను అందించిన డాక్టర్ కోటేశ్వర బాబు సేవా నిరతిని భక్తులు హృదయపూర్వకంగా అభినందించారు.

### ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ : స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ సీపీ ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహన కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు.

### ఖైరతాబాద్ నియోజకవర్గంలో

## బస్తీవాసుల దుస్థితి దారుణం

హైదరాబాద్: నగర నడిబొడ్డున, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాంతంగా చెప్పుకునే ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ పరిధిలో బస్తీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారని, కనీస మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ డివిజన్ నాయకులు జేజోల్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో, శ్రీరామ్ నగర్ మరియు అంబేద్కర్ నగర్ బస్తీలకు చెందిన స్థానిక నాయకులు ఎండ్. అక్తర్, రమేష్, బస్వ గౌడ్, రాములు, శశికల సమక్షంలో ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు ఆయా బస్తీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, వారి ఆవేదనను ఆలకించారు. ప్రభుత్వ పెద్దలు, స్థానిక ఎమ్మెల్యేపై డా. శ్రవణ్ దాసోజు పదునైన విమర్శలు:మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు:రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా: "రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి బస్తీల అభివృద్ధిని వదిలేసి, 'ఫ్యూచర్ సిటీ' పేరు మీద రియల్ ఎస్టేట్ దందాలో మునిగిపోయారు. ఆయనకు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు."బిక్కుబిక్కుమంటున్న ఎమ్మెల్యే దానం నాగేందర్: "ఇక స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయానికి వస్తే... ఫిరాయింపుల నేపథ్యంలో తన ఎమ్మెల్యే పదవి ఎప్పుడు ఊడిపోతుందో అనే భయంతో ఆయన బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తన పదవిని కాపాడుకునే ఆరాటంలో పడి ప్రజలను, ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారు. ఫలితంగా ఖైరతాబాద్ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

## హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్

### ప్రపంచ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్‌కు విశిష్ట స్థానం కల్పించే మహత్తర ఉద్యమం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా, భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం "హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్" పేరుతో ఏడాది పాటు కొనసాగే సమగ్ర పర్యాటక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ఉ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ తెలిపారు. ఇది కేవలం ప్రచార కార్యక్రమం మాత్రమే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగానికి నూతన దిశానిర్దేశం చేసే ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకోనుందని మంత్రి స్పష్టం చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ పర్యాటక భవిష్యత్తుకు పునాది వేసే మహత్తర యత్నమన్నారు. ప్రభుత్వం, భాగస్వామ్య వర్గాలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా నిలబెట్టగలం అనే సంపూర్ణ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రి కేయులతో మాట్లాడుతూ మధ్యప్రాచ్య దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరియు అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో ఇంధన పొదుపు, విదేశీ పర్యటనల నియంత్రణతో పాటు దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయాలని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన పిలుపు ఎంతో సమయోచితమని పేర్కొన్నారు. పర్యాటక పరంగా విదేశాలకు వెళ్లే భారతీయుల సంఖ్య ఏడాది ఏడాదికీ పెరుగుతుండగా, విదేశీ పర్యాటకులు భారతదేశానికి వచ్చే సంఖ్య తక్కువగా ఉండటం వల్ల దేశ సంపద విదేశాలకు వెళ్తోందన్నారు. ముఖ్యంగా వివాహ వేడుకలు, విశ్రాంతి పర్యటనలు, వినోద యాత్రల కోసం భారతీయులు విదేశాలకు అధికంగా వెళ్తున్నారని, ఆ ధోరణిని మార్చి దేశీయ పర్యాటకాన్ని ప్రజాదరణ పొందేలా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసి "హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్" ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.



# ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి.

**-చట్టాల పైన అవగాహన సదస్సు**

**- వి. రఘు నాథ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది.**

సంగారెడ్డి ప్రతినిధి మే 22 (ప్రజాకలం):

భారతదేశంలో నివసించే ప్రతి పౌరుడు చట్టాలను రూల్స్ ను అమెండ్మెంట్స్ ను న్యాయస్థానాల పోలీస్ స్టేషన్లో పద్ధతులను అవగాహన కలిగి ఉండాలని సంగారెడ్డి లో శుక్రవారం నిర్వహించిన సదస్సు కు ముఖ్య అతిథిగా విచ్చేసిన వి రఘునాథ్ సీనియర్ న్యాయవాది హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ పాల్గొని వివిధ చట్టాల పైన వివిధ రూల్స్ పైన అవగాహన కల్పించారు అట్టడుగు వర్గాల్లో నివసిస్తున్న ప్రజలకు మరియు ఉన్నత వర్గాల్లో నివసిస్తున్న ప్రజలకు ఒకే రకమైన విధి విధానాలు అమలు చేయాలని కోరారు ఈ సదస్సులో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షులు భరత్ సత్యనారాయణ సంగారెడ్డి జిల్లా నాయకులు ఎం ఏ. రషీద్ పి మల్లేశం తమ వంతు అవగాహనను కల్పించారు ఈ సదస్సులో యువ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు మరియు ప్రజలు హాజరయ్యారు.



# రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి

**- రైతులు ఆయిల్ ఫామ్ పంట పండించే విధంగా ఆలోచించాలి...**

**-మంత్రి దామోదర రాజనర్సింహ..**

సంగారెడ్డి ప్రతినిధి మే 22 (ప్రజాకలం):

జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ సౌజన్యంతో ప్రత్యేక ఆయిల్ పామ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ హాజరై స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన వివరాలను జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు మంత్రి కి వివరించారు. రైతులకు స్థిరమైన మరియు అధిక ఆదాయాన్ని అందించే పంటగా ఆయిల్ పామ్‌ను ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నదని వారు తెలిపారు. రైతాంగాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు.

అదేవిధంగా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే పంట కొనుగోలు చేయడం జరుగుతుందని, పంటకు సంబంధించిన చెల్లింపులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులను మరియు రైతాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పెద విద్యార్థులకు అందని ద్రాక్షగా కార్పొరేట్ విద్య

**తుమ్మ శ్రీనివాస్ మాల- సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తెలంగాణ**

గజ్వేల్:22 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



పెద వాళ్లకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వము చేపట్టిన బెస్ట్ అవలబెల్ స్కూల్ ద్వారా దళితుల విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్ లో చేర్పించుకొని వారిని కార్పోరేట్ స్థాయి లో పేద విద్యార్థుల చదివించి వారి కళ నెరవేర్చాలి అని ప్రభుత్వము నడుపుతుంది కానీ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ సంవత్సరం బెస్ట్ అవలబెల్ స్కూల్ కింద గజ్వేల్ ఉన్న అన్ని ప్రైవేట్ స్కూల్ లో తీసుకోక పోవడం వలన గజ్వేల్ ఉన్న దళిత విద్యార్థులకు నష్టము జరుగుతుంది ఇది చాలా విచారకరం దీని వెంటనే జిల్లా కలెక్టర్ ప్రైవేట్ స్కూల్ యజమన్యము తో మాట్లాడి వారి సమస్యలను మరియు దళిత విద్యార్థుల చేర్చుకునే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నాము

# జాతీయ రహదారి వద్ద మంజీర పైప్ లైన్ పగులు

**-- షాపుల్లోకి నీరు, కాలనీలో కలుషిత నీటి ఆందోళన**

పటాన్ చేరు మే 22 (ప్రజా కలం) ప్రతినిధి

రామచంద్రపురం డివిజన్‌లో ప్రజలకు తాగునీటి సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి నిన్న రాత్రి జాతీయ రహదారి వద్ద మంజీర వాటర్ పైప్‌లైన్ పగిలిపోవడంతో సమీపంలోని ఒక షాపులోకి పూర్తిగా నీరు చేరి నష్టం వాటిల్లింది. ఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో నేడు జలమండలి (హెచ్ ఎం డబ్ల్యూ ఎస్) అధికారులను సంఘటనా స్థలానికి పిలిపించి పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించారు. కాలనీలో సరైన మంచినీటి సరఫరా లేకపోవడం, వచ్చిన నీరు కూడా తరచుగా కలుషితంగా ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివేదించారు ఈ సందర్భంగా పరమేష్ యాదవ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు ప్రజలకు



ఎప్పటికప్పుడు శుద్ధమైన మంచినీటిని అందించడం అధికారుల బాధ్యత. కానీ ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. తాగునీటిలో మురుగునీరు కలవడం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడటమే అని మండిపడ్డారు అలాగే పైప్‌లైన్ పగిలిన సందర్భాల్లో వెంటనే స్పందించి ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు పెంట రెడ్డి, జైపాల్ రెడ్డి, నారాయణ, రాజు, భూపాల్ రెడ్డి, మురళి రెడ్డి, రాంబాబు, అప్పల భాస్కర్, బలరాం, నాగేష్‌తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వినిపించారు.

# సిద్దిపేటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం.



సిద్దిపేట ప్రజాకలం మే 22.

శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని జిల్లా కలెక్టర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వాటిని సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి వరకు విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యంగా “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” పేరుతో మార్చి 6 నుండి జూన్ 12, 2026 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిలలో వివిధ అవగాహన, సమీక్షా, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాల అమలు, సేవల చేరువ, ప్రజల భాగస్వామ్యంపై విస్తృత స్థాయిలో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

పరిశుభ్రత -- పెండింగ్ ఫైళ్ల పరిష్కారం. మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన “పరిశుభ్రత మరియు పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమం”లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన 766.81 టన్నుల వ్యర్థాలను తొలగించి, 3,506 కార్యాలయ భవనాలను శుభ్రపరిచారు. అలాగే 2,913 పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు కలిపి 8,11,111 మంది పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలు మార్చి 16 నుండి 25 వరకు ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి మహిళల ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధులు, విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి నివారణ, కీటక జనిత వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు

ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లాలో 508 రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి, 27,336 మందికి అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 500 మంది డ్రైవర్ల లైసెన్సులు, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

సంక్షేమ వారోత్సవాలు

ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో కిచెన్ & శానిటేషన్ డ్రైవ్, స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించినట్లు చెప్పారు. హాస్టళ్లలో మరమ్మతులు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పోషణ, అనీమియా నివారణ, సాామ్/మాామ్ పిల్లల గుర్తింపు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మహిళా చట్టాలు, బాలిక రక్షణ, హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కల్పించినట్లు వివరించారు. రైతు వారోత్సవాలు మే 4 నుండి 9 వరకు రైతు వారోత్సవాల్లో భాగంగా 1,905 మట్టి నమూనాలు సేకరించి, 330 భూమి ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. 36 రకాల వ్యవసాయ యంత్రాలను ప్రదర్శించి, 30 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

సేంద్రియ వ్యవసాయం, పంటల మార్పిడి, నాణ్యమైన వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు.

నీటిపారుదల -- సాగునీటి సౌకర్యం అన్నపూర్ణ, శ్రీరంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 71.50 టీఎంసీలు కాగా ప్రస్తుతం 12.10 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,06,911 ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.

విద్యా వారోత్సవాలు

మే 11 నుండి 16 వరకు పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల కోసం కోడింగ్, కళలు, క్రీడలు, యోగా, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలతో సమ్మర్ క్యాంపులు నిర్వహించినట్లు చెప్పారు.

యువత -- మహిళా -- పర్యావరణ కార్యక్రమాలు

మే 18 నుండి 23 వరకు యువత మరియు క్రీడల వారోత్సవాలు జరుగుతున్నాయని, మే 25 నుండి 30 వరకు మహిళా సంక్షేమ కార్యక్రమాలు, జూన్ 1 నుండి 12 వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాబోయే పథకాలు

విద్యార్థులకు రాగి జావ/పాలు అందించే అల్పాహార పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక వాహనాలు, పంటల మార్పిడి -- సేంద్రియ వ్యవసాయం వంటి పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల అమలు రైతు భరోసా, రైతుబీమా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి, చేయూత పింఛన్లు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, మత్స్య సంపద అభివృద్ధి వంటి పథకాల అమలుపై జిల్లా స్థాయిలో సాధించిన పురోగతిని వివరించారు.

అంతకుముందు వివిధ శాఖల స్టాళ్లను జిల్లా కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని దుబ్బాకే లక్ష్యం

**: చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**

సిద్దిపేట ప్రజాకలం మే 22.

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడం తన ఆకాంక్ష అని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి త్వరలో ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, సర్పంచ్‌లు బండారు లాలూ, బొక్కల నాగరాజు, పెరమాండ్ల నర్సింలు, పంజా స్వామి, కారణాల శ్రీనివాస్, నాయకులు రైతన ఆది, వేణుగోపాల్, మల్లారెడ్డి, లక్ష్మణ్, రమేష్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఏసీబీ వలలో విద్యుత్ శాఖ ఏడిఈ

మెదక్ మే 22(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లా నర్సాపూర్ లో విద్యుత్ శాఖ ఏడిఈ రమణా రెడ్డి రూ. 25 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే. నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరి విషయంలో రైతు వద్ద లంచం డిమాండ్ చేయగా, సదరు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు శుక్రవారం ఏసీబీ అధికారులు విద్యుత్ శాఖ కార్యాలయంపై దాడులు నిర్వహించి, ఏడిఈ రమణారెడ్డిని లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు

**- చిన్న కంజర్ల పెద్ద కంజర్ల ఇంద్రేశం రామేశ్వరం బండాలో అక్రమ ఇటుక బట్టీల వ్యాపారం జోరు**

**-అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది**

**-ఇటుక బట్టీలకు నోటీసులు జారీ చేసిన తహసిల్దార్ హరిబాబు**

పటాన్ చేరు మే 22 (ప్రజా కలం) ప్రతిని

పర్యావరణ అనుమతులు లేకపోవడం, అక్రమ మట్టి తరలింపు, వ్యవసాయ భూముల నుండి లైసెన్సులు లేకపోవడం, ఈ కారణాలతో ఇటుక బట్టీలు నోటీసులు జారీ చేసినట్టు తహసిల్దార్ హరిబాబు తెలిపారు. ఇటుక బట్టీల ఏర్పాటుకు గనులు, విద్యుత్ కార్మిక శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలి. పూరపాలక సంఘం నుంచి (ఎన్ వో సీలు) తెచ్చుకోవాలి. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాలి. తహసిల్దార్ నుంచి అనుమతి తీసుకుని నాలా వచ్చిన తర్వాత బట్టీలు నిర్వహించాలి. ఇందులో ఏ ఒక్క నిబంధనను నిర్వాహకులు పాటించడం లేదని ఫిర్యాదులు తహసిల్దార్ కు వచ్చాయి. ఆయా బట్టిల్లో బాల కార్మికులతో పనులు చేయిస్తున్నా రని సమాచారం ఉందని తెలిపారు. ఎలాంటి అనుమతులు తీసుకోక పోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం జరుగుతోంది. ఈ భూముల్లోనే ఎలాంటి అనుమతులు, నిబంధనలు పాటించకుండా ఎక్కువ లోతులో బోర్లు వేసుకుంటున్నారు. విద్యుత్ అనుమతులు లేకుండానే కొందరు తీగలకు కొండీలు వేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. సిమెంటు ఇటుక తయారీకి అవసరమయ్యే ఇసుక కోసం ప్రభుత్వానికి డీడీలు కట్టాల్సి ఉన్న.. అవేవీ పాటించడం లేదు. రాత్రి వేళల్లో సమీప వాగుల్లో నుంచి కొల్లగొడుతున్నారు. మరోవైపు ఇక్కడ పనిచేసే వారి పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కూలీలుగా చేరుతున్న వారికి నిర్వాహకులు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వాపోతున్నారు. దూరంగా బట్టీలు ఉండడంతో.. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యం బారిన పడితే వైద్య సదుపాయం లేక కిలోమీటర్ల మేర నడవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని బాధితులు వాపోతున్నారు. తహసిల్దార్ హరిబాబు వివరణ కోరగా... అక్రమంగా పటాన్చెరు మండలంలోని చిన్న కంజర్ల, పెద్ద కంజర్ల, ఇంద్రేశం, రామేశ్వరం బండ పురపాలక పరిధిలో ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని ఫిర్యాదులు మా



దృష్టికి వచ్చాయి. దానిపై మా రెవిన్యూ సిబ్బంది జిపిఓ లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశాలిచ్చాము. మా సిబ్బంది పర్యటించి అనుమతులకు విరుద్ధంగా ఇటుక బట్టీలు చేస్తుంది వాస్తవమేనని నివేదిక ఇచ్చారు. వెంటనే వారికి నోటీసులు జారీ చేశాము. ఏడు



రోజులలో జవాబు ఇవ్వాలని నోటీసులో పేర్కొనడం జరిగిందని తహసిల్దార్ హరిబాబు తెలిపారు. దాని తర్వాత శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అక్రమాలకు సహించేది లేదని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ముంబై నాయకులు




నిజామాబాద్, మే 22:
(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని "తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ" ఆధ్వర్యంలో గురువారం హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం విజయవంతంగా సాగింది. ఇందులో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్, ట్విన్ హైద్రాబాద్ సిటీలు, మరి ముఖ్యంగా ముంబై మహానగరం నుంచి, ఇంచుమించు మొత్తం 150మంది ప్రతినిధులు హాజరైయ్యారు. ఐతే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన "కేశవరావు (కేకే) కమిటీ" రాజకీయ పార్టీలకు అతీతంగా నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లభించే విధంగా నిస్పక్షపాతంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

ఈ సమావేశానికి ముంబై మహానగరం నుంచి "ముంబై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ" వైస్ ప్రెసిడెంట్ కాసుల నర్సింహా గౌడ్ హాజరై ముంబై రీజియన్ (ముంబై, నవీముంబై, భివండి ప్రాంతా) ల్లో అనాడు జరిపిన అనేక ఉద్యమ కార్యక్రమాల చరిత్రను సవిస్తరంగా వివరించారు. అయితే కేకే కమిటీ వారు ముంబై రీజియన్లోని కార్యకర్త, నాయకులను గుర్తించాలని, తాము అన్ని రకాల ఆధారాలు సేకరించి సమర్పించే పనిలో ఉన్నామని నర్సింహా గౌడ్ సభ ముఖాన తెల్పారు. సభకు తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమన్వయకర్త రామగిరి ప్రకాశ్ చారి అధ్యక్షత వహించారు.

# బీఆర్ఎస్ కీలక నిర్ణయం

## : గల్ఫ్ కార్మికుల ఓట్ల పరిరక్షణే ధ్యేయం



నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) మే 22:

గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికుల ఓటు హక్కును కాపాడుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య నేతలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమం, నియోజకవర్గాల వారీగా పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘాన్ని కలుస్తాం: మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిత్వరలో ఎన్నికల కమిషన్ చేపట్టబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ బిడ్డల ఓట్లు పోకుండా చూస్తామని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తెలిపారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించకుండా ఉండేందుకు, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ECI) కూడా కలుస్తామని ఆయన పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఓట్ల రక్షణ:పార్టీ తరఫున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్ల (BLAs) సహకారంతో గ్రామాల్లో ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని కేటీఆర్ నేతలను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా వివరాలను పరిశీలిస్తూ అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మత్తు దందాపై నార్కోటిక్స్ ఉక్కుపాదం జిల్లాలో 'ఈగల్ ఫోర్స్' గంజాయి వేట.. 140 మంది బాధితులకు విముక్తి!

## డైరెక్టర్ సందీప్ శాండిల్య వ్యూహంతో వ్యూహంతో కదిలిన నార్కోటిక్స్ బృందం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 22:

కేసులు పెట్టి జైలుకు కాకుండా.. పునరావాస కేంద్రాలకు తరలింపు రూ. కోట్ల విలువైన 991 కేజీల గంజాయి, 4.45 కేజీల అల్ప్రాజోలం సీజ్జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం కోసం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వింగ్ 'ఈగల్ ఫోర్స్' నిజామాబాద్ రీజియన్ పరిధిలో గట్టి నిఘా పెట్టింది.

డైరెక్టర్ సందీప్ శాండిల్య ఐపీఎస్ నేతృత్వంలో జిల్లా నార్కోటిక్స్ విభాగం డీఎస్పీ సోమనాథం, ఇన్స్పెక్టర్ పూర్ణేశ్వర్ ల ఆధ్వర్యంలో గత కొద్దిరోజులుగా జరిపిన మెరుపు దాడుల్లో ఏకంగా 140 మంది గంజాయి సేవించే వికృతరూపాలను గుట్టురట్టు చేసింది.

గంజాయి మత్తులో చిక్కుకుని జీవితాలను పాడుచేసుకుంటున్న యువతను కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిని మార్చేందుకు అధికారులు మానవీయ కోణాన్ని ఎంచుకున్నారు.

పట్టుబడిన 140 మందిపై 27(బి) ఎన్డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసినప్పటికీ, డాక్టర్ల నివేదికల ఆధారంగా
కోర్టు అనుమతితో నిజామాబాద్ లోని 'గవర్నమెంట్ డీ-అడిక్షన్ సెంటర్'కు తరలిస్తున్నారు. అక్కడ నిపుణులైన సైకియాట్రిస్ట్ డాక్టర్లతో ఉచితంగా వైద్యం, కౌన్సిలింగ్ ఇప్పిస్తూ వారిని వ్యసనం నుంచి బయటపడేసే అద్భుతమైన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇటువంటి అత్యాధునిక పునరావాస కేంద్రం నిజామాబాద్లోనే అందుబాటులో ఉందన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అధికారులు సూచించారు. అలాగే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కెమికల్స్ కలుపుతున్న అల్ప్రాజోలం స్మగ్లర్లపై నార్కోటిక్స్ బృందం ప్రత్యేక నిఘా ఉంచి చాకచక్యంగా పట్టుకుంది.

ఎన్ఫోర్స్మెంట్ రికార్డుల ప్రకారం.. 2024 నుంచి 2026 మే వరకు ఆర్ఎన్ సీసీ (ఆర్ఎన్ సిసి) నిజామాబాద్ పరిధిలో రికార్డు స్థాయిలో 991 కిలోల గంజాయి, 4.45 కిలోల అల్ప్రాజోలం రసాయనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వివిధ కేసుల్లో పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న 26 మంది మోస్ట్ వాంటెడ్ డ్రగ్స్ నేరస్థులను వేటాడి పట్టుకున్నారు. ఈ బృందం చూపిన ప్రతిభను యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, జిల్లా ఎస్పీ గిరిధర్, నిజామాబాద్ సీపీ లు ప్రత్యేకంగా అభినందించారు.

మత్తు పదార్థాల విక్రయదారులు యువతను
విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటున్న నేపథ్యంలో ఈగల్ ఫోర్స్ ఎదురుదాడి ప్రారంభించింది. నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల పరిధిలోని కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. యువత అంతరాత్మ సాక్షిగా "సే నో టు డ్రగ్స్ -- సే ఎస్ టు లైఫ్" "గంజాయి వద్దు – ప్రాణం ముద్దు"అనే నినాదాలను గుండెల్లో ఉంచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రజలంతా 'యాంటీ డ్రగ్ సోల్జర్స్' లాగా బాధ్యతగా పనిచేయాలని పోలీసులు కోరారు.ఎక్కడైనా గంజాయి సాగు, రవాణా, అమ్మకాలు, కొనుగోళ్లు జరిగితే నిర్భయంగా టోల్ ఫ్రీ నెంబర్:1908, వాట్సాప్ నెంబర్:8712671111 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఎన్డీపీఎస్ కేసులతో జైలు ఊచలు లెక్కించడం ఖాయమని హెచ్చరించారు.ఈ భారీ ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించిన నార్కోటిక్స్ డీఎస్పీ సోమనాథం, ఇన్స్పెక్టర్ అండె పూర్ణేశ్వర్, ఎస్ఐ సందీప్, పీసీ ఓంకార్లతో పాటు సిబ్బందిని పలువురు కొనియాడారు.

# 30 నిమిషాల్లో రోడ్‌సైడ్ సహాయం అందించే వినూత్న హామీ

- 'సర్వీస్ అష్యూర్' అనే కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చిన ఐసిఐసిఐ లొంబార్డ్
- ఐసిఐసిఐ లొంబార్డ్ సంస్థ తన 'సర్వీస్ అష్యూర్' విధానాన్ని కేవలం క్లెయిమ్ సేవలకే పరిమితం చేయకుండా, ఇప్పుడు రోడ్‌సైడ్ వాహన బ్రేక్‌డౌన్ సేవల వరకూ విస్తరించింది.
- ప్రస్తుతం ఎనిమిది మెట్రో నగరాల్లో 30 నిమిషాల్లో సహాయం అందించే సేవను అందిస్తోంది.

ICICI Lombard

ముంబై, మే 22 (ప్రజాకలం) :

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఐసిఐసిఐ లొంబార్డ్, ఈరోజు తన 'ఐఎల్ స్మార్ట్ అసిస్ట్' (రోడ్‌సైడ్ అసిస్టెన్స్) సేవలో భాగంగా 'సర్వీస్ అష్యూర్' అనే కొత్త హామీ సేవను ప్రారంభించినట్లు ప్రకటించింది. పరిశ్రమలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన రోడ్‌సైడ్ సహాయ హామీలలో ఒకటైన ఈ 'సర్వీస్ అష్యూర్' సేవ కింద, వాహనం మార్గమధ్యంలో నిలిచిపోవడం లేదా ప్రమాదానికి గురికావడం జరిగినప్పుడు, ఎనిమిది మెట్రో నగరాల్లోని ప్రైవేట్ కార్ కస్టమర్ల వద్దకు 30 నిమిషాల్లో చేరుకుంటామని సంస్థ హామీ ఇస్తోంది. ఈ ప్రారంభం సంస్థ 25 సంవత్సరాల మైలురాయిని పురస్కరించుకుని చేపట్టబడింది. అలాగే, మోటార్ బీమాను కేవలం 'క్లెయిమ్ సేవ' విభాగం నుంచి 'సేవా హామీ' విభాగంగా మార్చే దిశగా సంస్థ చేపట్టిన ప్రయాణంలో ఇది తదుపరి ముఖ్యమైన అడుగుగా నిలుస్తోంది.

'సర్వీస్ అష్యూర్' సేవ ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, పూణె మరియు అహ్మదాబాద్ నగరాల్లో అందుబాటులో ఉంది.

వాహనం మార్గమధ్యంలో నిలిచిపోవడం అనేది కార్ యజమాని ఎదుర్కొనే అత్యంత ఒత్తిడిగల పరిస్థితుల్లో ఒకటి. ముఖ్యంగా సహాయం నిజంగా ఎప్పుడు చేరుకుంటుందో తెలియని అనిశ్చితి ఆ పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తుంది. భారతదేశంలో రోడ్‌సైడ్ సహాయ సేవలు ఎన్నో సంవత్సరాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, సేవలు చేరుకునే సమయంపై కస్టమర్లకు స్పష్టమైన హామీలు సాధారణంగా ఇవ్వబడలేదు. అయితే, 'సర్వీస్ అష్యూర్' ఈ విధానాన్ని మార్చుతోంది. కస్టమర్ అనుభవంలో భాగంగా, స్పష్టమైన, కొలవగలిగే, కస్టమర్‌కు ప్రత్యక్షంగా అర్థమయ్యే సమయ హామీని కేంద్రంగా ఉంచి ఈ సేవను రూపొందించింది.

కస్టమర్ వాహనం మార్గమధ్యంలో నిలిచిపోవడం లేదా ప్రమాదానికి గురికావడం జరిగితే, వారు కేవలం ఐసిఐసిఐ లొంబార్డ్ టోల్-ఫ్రీ నంబర్ 1800 2666 కు కాల్ చేస్తే సరిపోతుంది. అనంతరం సంస్థ పాలసీని ధృవీకరించి, వాట్సాప్ ద్వారా కస్టమర్ ఖచ్చితమైన స్థానాన్ని నిర్ధారిస్తుంది. అవసరమైతే శిక్షణ పొందిన టెక్నీషియన్‌ను లేదా టోయింగ్ ట్రక్కును నియమిస్తుంది. ఆ సమయంలో కస్టమర్‌కు టెక్నీషియన్ లేదా డ్రైవర్ వివరాలు పంపించబడతాయి మరియు అప్పుడే 30 నిమిషాల 'సర్వీస్ అష్యూరెన్స్' సమయ గడువు ప్రారంభమవుతుంది. ఒకవేళ హామీ ఇచ్చిన సమయానికి సేవ ఆలస్యమైతే, కస్టమర్‌కు ధృవీకరణ కాల్‌తో పాటు ముందుగా నిర్వచించిన ప్రత్యేక సేవా ప్రయోజనాలు అందించబడతాయి. వీటిలో క్లెయిమ్స్ నిపుణుడి నుంచి వ్యక్తిగత సహాయం, వాహనం నిలిచిపోవడానికి గల కారణాన్ని గుర్తించేందుకు వాహన తనిఖీ, కస్టమర్ అత్యవసర సహాయ సేవలు, అలాగే ఫస్ట్-ఎయిడ్ కిట్‌ను తిరిగి నింపే సదుపాయం కూడా ఉంటాయి.

'సర్వీస్ అష్యూర్' సేవ, ఐసిఐసిఐ లొంబార్డ్ సంస్థ జూన్ 2024లో ప్రారంభించిన 'స్మార్ట్ సేవర్ ప్లస్' సేవకు కొనసాగింపుగా వచ్చింది. ఇది పరిశ్రమలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన అదనపు సేవలలో ఒకటి. ఈ పథకం కింద, ఎంపిక చేసిన ప్రాధాన్య భాగస్వామ్య గ్యారేజీలలో ?50,000 వరకు ఉన్న క్లెయిమ్‌లకు సంబంధించి, వాహన మరమ్మతులను ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని సంస్థ హామీ ఇచ్చింది. అలాగే, ఆ ఎంపిక చేసిన ప్రాధాన్య భాగస్వామ్య గ్యారేజీలలో నిర్వహించిన మరమ్మతుల పనితన నాణ్యతపై 24 నెలలు లేదా 10,000 కిలోమీటర్లు, ఇందులో ఏది ముందుగా పూర్తవుతుందో ఆ కాలపరిమితి వరకు హామీ కూడా అందిస్తోంది. ఇప్పుడు 'ఐఎల్ స్మార్ట్ అసిస్ట్ -- సర్వీస్ అష్యూర్' ద్వారా, మరమ్మతుల సమయంలో ఇచ్చిన ఈ హామీ ఆధారిత విధానాన్ని, వాహనం మార్గమధ్యంలో నిలిచిపోయే క్షణం నుంచే కస్టమర్లకు సహాయం అందించే దశకు విస్తరించింది. ఈ రెండు సేవలు కలిపి చూస్తే, మోటార్ బీమా అనుభవాన్ని ఐసిఐసిఐ లొంబార్డ్ సంస్థ పలు సంవత్సరాల వ్యూహాత్మక మార్పుల ద్వారా ఎలా పునర్నిర్మాణం చేస్తోందో స్పష్టమవుతుంది. అంటే, కేవలం క్లెయిమ్ సేవల స్థాయి నుంచి 'క్లెయిమ్ హామీ' దిశగా, ఇప్పుడు కస్టమర్ రోడ్డుపై సహాయం అవసరమైన క్షణం నుంచే ప్రారంభమయ్యే 'హామీ ఆధారిత సేవ' దిశగా సంస్థ ముందుకు సాగుతోంది.

ఈ ప్రారంభంపై స్పందిస్తూ, శ్రీ గౌరవ్ అరోరా, ఐసిఐసిఐ లొంబార్డ్ చీఫ్ కమర్షియల్ లైన్స్ మరియు మోటార్ (అండర్‌రైటింగ్ మరియు క్లెయిమ్స్) విభాగాధిపతి మాట్లాడుతూ, "ఒకటిన్నర సంవత్సరం క్రితం 'స్మార్ట్ సేవర్ ప్లస్' ద్వారా, కస్టమర్ల కార్ల మరమ్మతులకు మేము తీసుకునే సమయంపై ఒక హామీ ఇచ్చాము. ఇప్పుడు 'సర్వీస్ అష్యూర్' ద్వారా, అవసరమైన సమయంలో కస్టమర్ల వద్దకు ఎంత వేగంగా చేరుకుంటామనే విషయంపై మరో హామీ ఇస్తున్నాము. ప్రతి అడుగుతో, మోటార్ బీమా అనేది కేవలం ఎంత మొత్తాన్ని చెల్లిస్తుందనే దానితో కాకుండా, ఎంత వేగంగా, ఎంత నమ్మకంగా సేవలను అందిస్తుందనే దానితో కూడా కొలవబడాలి అనే సరళమైన ఆలోచనకు మరింత దగ్గరవుతున్నాము" అని తెలిపారు.

మనీష్ విజ్ -- గ్లోబల్ అష్యూర్ (సర్వీస్ అష్యూర్‌కు సేవలందించే సంస్థ) వ్యవస్థాపకులు మాట్లాడుతూ, "వాహనం మార్గమధ్యలో నిలిచిపోతే, డ్రైవర్లు గంటల తరబడి ఆందోళనతో, అనిశ్చితిలో, సహాయం కోసం అంతులేని నిరీక్షణలో చిక్కుకుపోతారు. గ్లోబల్ అష్యూర్ లో, రోడ్డుపై ఇరుక్కుపోయినప్పుడు ప్రతి నిమిషం ఎంత ముఖ్యమో మాకు బాగా తెలుసు. అందుకే దేశంలోని అగ్ర 8 నగరాల్లోని ఐసిఐసిఐ లొంబార్డ్ కస్టమర్లకు మా '30 నిమిషాల సర్వీస్ హామీ' సేవను అందించేందుకు వారితో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఐసిఐసిఐ లొంబార్డ్ యొక్క విశ్వసనీయ బీమా రక్షణను, మా వేగవంతమైన రోడ్‌సైడ్ సహాయం మరియు రియల్-టైమ్ ట్రాకింగ్ సేవలతో కలిపి, కస్టమర్లకు సంపూర్ణ మనశ్శాంతిని అందించడంతో పాటు, రోడ్డుపై కలిగే ఆందోళనను వేగవంతమైన, నమ్మకమైన సహాయంగా మలుస్తున్నాము" అని తెలిపారు.

# రెచ్చిపోయిన చైన్ స్నాచర్

## వృద్ధురాలి మెడలో పుస్తెలతాడుతో బైక్ పై పరారి



రంగారెడ్డి జిల్లా,
యాచారం మండలం, మే 23 (ప్రజా కలం)

శుక్రవారం ఉదయం సుమారు 8 గంటలకు యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాండ్లగూడ గ్రామంలో దేవరకొండ పోచమ్మ అనే వృద్ధ మహిళ తన ఇంటి ముందు కూర్చొని ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన వద్దకు వచ్చి తన మెడలోనున్న సుమారు మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు,బంగారు గుండ్లు లను బలవంతంగా లాక్కొని అక్కడి నుండి వ్యక్తి బైక్ పై పారిపోయాడు.బాధితురాలు ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫుడ్ సేఫ్టీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న వారికి హైజిని కిట్లను పంపిణీ చేసిన శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్

శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: మే 22 శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ అదనపు కమిషనర్ (UBD) సుభద్రదేవి మరియు శేర్లింగంపల్లి జోన్ ఫుడ్ సేఫ్టీ అధికారుల సమన్వయంతో, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం 2006 నిబంధనల ప్రకారం, వీధి ఆహార విక్రేతల కోసం FSTC (Food Safety Training and Certification) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమం ద్వారా ఆహార భద్రత, పరిశుభ్రత మరియు సురక్షిత ఆహార నిర్వహణ పద్ధతులపై వీధి ఆహార విక్రేతల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది విక్రేతలు పాల్గొని ఫుడ్ సేఫ్టీ సూపర్వైజర్ (Food Safety Supervisor) కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు.

పాల్గొన్న వారికి హైజీన్ కిట్లు పంపిణీ చేయబడినవి. సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నెస్లే ఇండియా మరియు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించారు.





# పోస్టర్ల కలకలం..!


రంగారెడ్డి జిల్లా, తుర్కయంజాల్ డివిజన్, (ప్రజా కలం) మే 23 :

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల గ్రేటర్ హైదరాబాద్ పరిధి తుర్కయంజాల్ డివిజన్ లో శ్రీరామనవమి సందర్భంగా అతికించిన పోస్టర్లపై అన్యమాతస్తులు ఉద్దేశపూర్వకంగా తమ పోస్టర్లు అంటించి మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై చర్యలు కోరుతూ శుక్రవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎలిమినేటి భరత్ ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కొందరి చర్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బయ్యారంలో శేషమా గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ-కేవైసీ ప్రత్యేక క్యాంప్

గజ్వేల్:22 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ శేషమా గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వినియోగదారుల సౌకర్యార్థం ఈ-కేవైసీ (ఈ- కేవైసీ) ప్రత్యేక క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్యాస్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆధార్ ధృవీకరణ, మొబైల్ నంబర్ అప్డేట్‌తో పాటు ఇతర అవసరమైన వివరాలను నమోదు చేసుకున్నారు.




ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్యాస్ సబ్సిడీ మరియు ఇతర సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేందుకు ఈ-కేవైసీ ప్రక్రియ తప్పనిసరి కావడంతో వినియోగదారులకు అవగాహన కల్పించడమే ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకురాలు శిరీష నంబూరి తెలిపారు.ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ,వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు.క్యాంప్ విజయవంతానికి సహకరించిన వినియోగదారులు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం

## ..ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

## -ప్రజా పాలన లో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయి

## 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు.

## -రెండేళ్ల లో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు తీసింది : పట్నం మహేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, కొంగరకలాన్, (ప్రజా కలం) మే 23:

ఫ్యూచర్ సిటీ ప్రపంచం పెట్టుబడులకు స్వర్గధామం నిలుస్తుందని,ప్రజా పాలన లో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా ముందుకు సాగుతాయని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం ప్రారంభించి, ప్రజలతో కలిసి బీపీ చెక్ చేసుకున్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర గీతాన్ని అలపనతో ప్రారంభించి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రెండేళ్ల కాలంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీసాయని అన్నారు. పది కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లాలో 2 లక్షల 97000 మంది రైతులకు 722 కోట్ల రైతు భరోసా అందించడం జరిగిందని, రైతు బీమా పథకం కింద జిల్లాలో 735 మంది రైతు కుటుంబాలకు 367 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున పట్టణ ప్రాంతాలను మినహాయిస్తే జిల్లాలో 16,0 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యా



యని వీటికి 22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మూడు లక్షల 52000 మంది లబ్ధి చేకూరేలా లక్ష ఆరువేల కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,91,000 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందిస్తున్నామని 293 వేల మంది పేద మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని ఆయన అన్నారు. జిల్లాలో మహిళల ఉచిత ప్రయాణంలో భాగంగా 203 కోట్ల టికెట్లను మహిళలకు అందించి ఉచిత ప్రయాణాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం 977 కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీపై లేనిపోని ఆరోపణలు తగవని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు ప్రపంచం పటంలో ఫ్యూచర్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం ఉంటుందని అన్నారు. ఇలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన రాష్ట్రాన్ని అన్ని రంగాలు ముందుకు తీసుకుపోతుందని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఙఖీ×ఙజ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ప్రయోజనం ప్రజలకు లబ్ది చేకూరే విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశం పెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా జిల్లాలోని అన్నీ శాఖలు సమన్వయంతో పని చేసి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు అందరూ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే ధృడ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, అట్టి ప్రయోజనలు ప్రజలుకు చేరువయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, వివిధ కార్పోరేషన్ ల చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జిల్లా అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయం వద్దతో కల్వకుంట్ల కవిత ధర్నా

## ధాన్యంను కొనుగోలు చేయాలని టీఆర్ఎస్ డిమాండ్

## కవిత అరెస్ట్,ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్: మే 22: ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్రంలో వరి ధాన్యం, జొన్నలు, పొద్దుతిరుగుడు పంటల కొనుగోలులో ప్రభుత్వం అవలంబిస్తోన్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెలంగాణ రక్షణ సేన నేతృత్వంలో పార్టీ శ్రేణులు, రైతులు, మహిళలు పెద్దఎత్తున సచివాలయ వద్ద నిరసన తెలిపారు. సచివాలయం ఎదుట ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని కుమ్మరించి, రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. దీంతో సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది, దీనితో ట్రాఫిక్ నిలిచిపోయింది. ధర్నా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అడ్డుకున్నారు. నిరసన చేస్తున్న కల్వకుంట్ల కవిత, మహిళలు, రైతులు, పార్టీ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. పోలీసుల ఓవరాక్షన్ ను టీ ఆర్ ఎస్ తీవ్రంగా ఖండించారు. పోలీసులు, పార్టీ కార్యకర్తలు మధ్య తోపులట చోటుచేసుకోగా ఉద్రిక్తతకు దారి తీసింది. కవితతో పాటు నిరసనకారులను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్ట్ చేసి, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



రైతుల గోస సీఎం కు పట్టదా కల్వకుంట్ల కవిత మండిపాటు

కాంగ్రెస్ ప్రభుత్వంపై కల్వకుంట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లోనే ధాన్యం ఎండిపోతూ రైతులు తీవ్ర అరిగోసలు పడుతున్నా ముఖ్యమంత్రికి పట్టడం లేదని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు లేక, పంట అమ్ముడుపోక అన్నదాతలు ప్రాణాలు విడుస్తుంటే గుండె విసిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సచివాలయం వద్ద వడ్లు పోసి నిరసన తెలిపితేనైనా ఈ మొద్దు నిద్ర వీడుతుందని దీమా వ్యక్తం చేశారు. ఇక ప్రభుత్వానికి బుద్ధి వస్తుందనే ఈ ధర్నాకు దిగినట్లు స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నేళ్లవుతున్నా, ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించ కపోవడం రైతుల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని కవిత విమర్శించారు. జిల్లాల్లో కలెక్టర్లు మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని, గ్రేడ్–ఏ వరిని కావాలనే గ్రేడ్ లెస్ గా రిజిస్టర్ చేస్తూ మోసగిస్తున్నారని ఆరోపించారు. సన్నబియ్యానికి ఇస్తామన్న బోనస్‌ను ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం కొత్త డ్రామాలకు తెరలేపిందన్నారు.ప్రస్తుతం రైతులకు కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త యాప్‌లు ఎవరికీ అర్థం కావడం లేదన్నారు.వెంటనే తరుగు పేరుతో రైతులను దోచుకోవడం ఆపాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి, జొన్నలు, పొద్దుతిరుగుడు పంటలను మద్దతు ధరతో తక్షణమే కొనుగోలు చేయాలని కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించి, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని ఆమె స్పష్టం చేశారు.

# సంక్షేమం -- అభివృద్ధి -- మహిళా సాధికారికతకు ప్రభుత్వం కట్టు బడి ఉంది.

## మంత్రి దామోదర రాజనర్సింహ.

## - కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందంటే చేసి చూపిస్తుంది- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిది మే 22 (ప్రజా కలం):

సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధి కారికత, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన బాసటగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది సమీపంలోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుటుంబ సంక్షేమానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అవసరమని, ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించేలా నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది వెయ్యి ప్రీ–ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయగా, అందులో జిల్లాలోనే సుమారు 130 పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ఒక్కోటి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధిగా జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిర శక్తి మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు 163 కొత్త చికిత్సలను చేర్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 90 శాతం వైద్య సేవలు జిల్లాలోనే అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్, ప్రతి 25 కిలోమీటర్లకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 9 వేల నర్సింగ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు 16 నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మొత్తం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. సిబ్బంది, మందుల కొరతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సనత్‌నగర్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రిని జూన్ నెలలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తోందన్నారు. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని



తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పారదర్శక పాలన అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి, టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి అందజేశారు. కార్యక్రమానికి ముందు మంత్రి, టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రదర్శించిన ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రోన్ సాంకేతికత తదితరాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సి.డి.సి చైర్మన్ రామ్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ , ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -సదాశివపేట లో జొన్నల కొనుగోలు కేంద్రం

## ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ,

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సంగారెడ్డి ప్రతినిధి మే 22( ప్రజా కలం):

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివపేట పట్టణం లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల కోసం రెండు లక్షల రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇతర పార్టీ ల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో , సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com